నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 14 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ప్రొఫెసర్ మృతి పట్ల బండ్ల స్వామి సంతాపం



నవతెలంగాణ-గజ్వేల్

మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, మేధావి, నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం తన గొంతును వినిపించిన సాయిబాబ మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. సంపూర్ణ వికలాంగుడైన ప్రొఫెసర్ సాయి బాబాను మావోయిస్టుల సానుభూతిపరుడని వారికి సహాయపడుతున్నాడని తప్పుడు అభియోగాలపై జైల్లో నిర్బంధించడము వల్లే ఆయన ఆరోగ్యం క్షీణించి అకాల మరణం చెందాడని అన్నారు. ఆయన మరణం భావి భారతదేశ ప్రజలకు తీరని లోటని అన్నారు. తర్వాత న్యాయస్థానం అతనిని నిర్దోషి అని తీర్పు ఇచ్చిందన్నారు. అతని చావుకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. సమ సమాజం కోసం ఆయన కన్న కలలను సాకారం చేయడానికి నేటి తరం కృషిచేయడం ద్వారా ఆయన ఆశయాలు నెరవేర్చాలని అన్నారు.

ప్రభుత్వోద్యోగుల బృందం ఏర్పాటు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో ప్రభుత్వోద్యోగుల బృందం ఏర్పాటు చేసినట్టు అధ్యక్షుడు చెలుకల తిరుపతి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా రోళ్ళ రామయ్య, ప్రధాన కార్యదర్శిగా బిగుళ్ళ రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా అమీరోద్దిన్, పబ్బతి రాజరత్నం, బిగుల్ల బాబు, నిషాని మహేందర్, కోండ రమేశ్, బుర్ర పర్షరాం, వడ్లకొండ పర్షరాం, కెంగెర్ల మోహన్ ఎన్నికయ్యారు. గ్రంథాలయం, గ్రామ పాఠశాల, విద్యార్థులు, యువత, పచ్చదనం- పరిశుభ్రత, క్రీడల వికాసానికి చేయూత అందించేల సామాజిక సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా స్థాపించినట్లు అధ్యక్షుడు తిరుపతి రెడ్డి తెలిపారు. గడ్డం శ్రీనివాస్, పక్షల తిరుపతి, రోళ్ళ ధర్మయ్య, బండిపెల్లి శ్రీనివాస్, బిట్ల శ్రీను, గౌరెల్లి రవీందర్, పబ్బతి శివ, దాసరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుకు దసరా శుభాకాంక్షలు చెప్పిన రఘువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

విజయదశమి సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని ఎన్నారై రాష్ట్ర నాయకులు గాడి పల్లి రఘువర్ధన్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామల సంతోష్, సందీప్ రెడ్డి, కొలం నరేష్, బోనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన పీఆర్టీయూ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

మాజీ సీఎం కేసీఆర్‌ను పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఊడెం వేమారెడ్డి కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మర్కుకు సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం కలిసి జంబి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

హరీశ్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

దసరా పండుగ సందర్భంగా మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును ఆదివారం గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేటలో ఆయన నివాసంలో కలిసి జమ్మిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలు చర్చించారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-తొగుట

నేడు దుబ్బాక ఎమ్మెల్యే ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించనున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. ఆదివారం ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం.. తొగుట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు, మండల, గ్రామ, బూత్, యూత్, విద్యార్థి, సోషల్ మీడియా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం



నవతెలంగాణ-నంగునూరు

క్రీడల్లో గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. ఆదివారం నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా కీర్తి శేషులు అనుమాస్ భాస్కర్ రెడ్డి జ్ఞాపకార్థంతో మూడు రోజుల నుంచి కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి విజేతలు వడ్డెర కింగ్స్ ప్రైజ్ మనీ రూ.6500, రెండో విజేతలకు ముదిరాజ్ కింగ్స్ రూ.3500 లు, కప్పులను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ణకంటి వేణుగోపాల్ చారి, మాధవరెడ్డి, రమేష్, అనుమాస్ నాని, వివిధ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టామహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

వర్గల్ మండల పరిధిలో తున్కి ఖల్సాలో ముదిరాజు సంఘం అధ్వర్యంలో అక్టోబర్ 16న నిర్వహించే పెద్దమ్మతల్లి దేవాలయ నూతన విగ్రహ ప్రతిష్టామహోత్సవ ఆహ్వాన శుభపత్రిక ఆదివారం ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్‌కు నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల ముదిరాజ్ సంఘం వర్గల్ మండలాధ్యక్షులు నర్సింలు, సీనియర్ నాయకులు టి.బిక్షపతి, తదితరులున్నారు

ఘనంగా విజయ దశమి వేడుకలు



నవతెలంగాణ-కొండపాక



సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవములు వైభవోపేతంగా ముగిసాయి. మహర్నవమి సందర్భంగా తొమ్మిది మంది సువాసినులకు సువాసినీ పూజ, తొమ్మిది మంది బాలికలకు కుమారీ పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కూష్మాండ బలి అన్న ప్రసాద వితరణ చేశారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ఉదయం 5:30 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా విజయదుర్గా మాతకు విశేష పంచామృత ఫలరస అభిషేకం కన్నులపండుగా నిర్వహించారు. క్షేత్ర పరిసరాలు భక్తజనులతో పోటెత్తాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భవానీ దీక్షాధారులు దీక్షావిరమణ చేశారు. మహిళలు ఆటపాటలతో అమ్మవారిని స్తుతించి పరవశించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన నవావరణయాగం మహా పూర్ణాహుతితో పరిపూర్ణమైంది. నవరాత్రి ఉత్సవాల అనంతరం విజయ దుర్గామాత రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు విజయదర్శనమిచ్చింది. సాయంత్రం ఐదు గంటలకు శమీపూజ జరిగింది. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథ శర్మ ఆధ్వర్యంలో జరిగిన శమీ పూజలో మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను ఆలయ మర్యాదలతో నిర్వాహకులు సత్కరించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి విజయ దుర్గామాతను దర్శించుకుని పూజలు చేశారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. రాత్రి ఏడు గంటలకు భక్తుల జైశ్రీరామ్ నినాదాల మధ్య రావణదహనం నేత్ర పర్వంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, మల్లేశం, రాజేంద్రప్రసాద్, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.




ఘనంగా దసరా వేడుకలు

కొండపాక మండలంలో దసరా వేడుకలను మండల ప్రజలు శనివారం ఘనంగా నిర్వహించారు. దసరా సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. కొండపాక ఆనంద నిలయం ఆవరణలో గల అష్టాదశ శక్తి పీఠ సహిత ఉమా రామలింగేశ్వర దేవాలయంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అష్టాదశ శక్తి పీఠాలను దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు ఐత నాగరాజు పాల్గొన్నారు. మండలంలోని దుద్దెడ కొండపాక సిరసనగండ్ల, తిమ్మారెడ్డిపల్లి, ఖమ్మంపల్లి తదితర గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు పూజలు చేసి పాలపిట్టను దర్శించుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిజేసుకున్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు లోపం..

- అర్హులకు కూడా అందని లబ్ది
- ఎడిట్ ఆప్షన్ కూడా లేకపోవడంతో అయోమయంలో ప్రజలు
- ఆపరేటర్ల తొందరపాటు వల్ల ప్రజాపాలన దరఖాస్తుదారులకు తీవ్ర నష్టం



నవతెలంగాణ-కంగ్టి

ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసేటప్పుడు ఆపరేటర్లు చేసిన చిన్న చిన్న తప్పిదాల వల్ల అర్హులైన వారికి కూడా సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయి. దరఖాస్తుల్లో ప్రజలు టిక్ మార్కు పెట్టిన వాటిని.. ఆన్‌లైన్ చేసేటప్పుడు ఆపరేటర్లు నాట్ అప్లయి అని పెట్టడంతో చాలా మందికి ఆ పథకాల లబ్ది చేకూరడం లేదు. ఆపరేటర్ల తొందరపాటు వల్ల చాలామంది అర్హులు కూడా సంక్షేమ పథకాల లబ్ది పొందడం లేదు.

గతేడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ఆరు గ్యారంటీల పథకాల ఎంపిక కోసం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ప్రజల నుంచి అధికారులు నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. ఆ దరఖాస్తులో అవసరమైన పథకం కోసం టిక్ మార్క్ చేయాలని అధికారులు చెప్పిన విధంగానే ప్రజలు టిక్ చేసి దరఖాస్తులు అందజేశారు. అయి తే ఈ దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినప్పుడు తొందరపాటులో ఆపరేటర్లు చేసిన పొరపాటు వల్ల చాలా మంది అనర్హులుగా మిగిలిపో యారు. రెండు వందల యూనిట్ లోపు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా ఐదు వందలకే గ్యాస్ సిలెండర్‌ను పొందే అవకాశాన్ని చాలామంది కోల్పోయారు.

ఆపరేటర్ల తొందరపాటుతో నమోదులో లోపం..

ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయడానికి ప్రభుత్వం ప్రయివేటు వ్యక్తులను నియమించింది. ఒక్కో దరఖాస్తుకు కొంత డబ్బు చెల్లిస్తామని చెప్పడంతో వారు ఎక్కువ దరఖాస్తులు ఎంట్రీ చేయడానికి పోటీపడ్డారు. ఈ క్రమంలో లోపాలు జరిగినట్టు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. దరఖాస్తులో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు టిక్ మార్క్ చేసినప్పటికీ.. ఆపరేటర్లు నాట్ అప్లై అని ఎంట్రీ చేయడంతో అర్హులకు అన్యాయం జరుగుతున్నదని పలువురు ఆరోపిస్తున్నారు.

కంగ్టి మండలంలో ప్రజాపాలన దరఖాస్తుల సవరణ కోసం ప్రతీరోజు మండల పరిషత్ కార్యాలయానికి యాభై మంది వరకు వస్తున్నారు. అయితే కంప్యూటర్‌లో నాట్ మ్యాచింగ్ అని అప్లై ఇచ్చిన వాటిని మాత్రమే సరిచేసు న్నారని.. నాట్ అప్లై అని ఉన్న వాటికీ సరిచేయడానికి ఎడిట్ ఆప్షన్ లేదని సంబంధిత అధికారులు చెబుతున్నట్టు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో అర్హత ఉండి లబ్ది కోల్పోయిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరుతున్నారు.



ఆప్షన్ ఉన్న వాటిని ఎడిట్ చేస్తున్నాం

- సత్తయ్య, ఎంపీడీఓ

ఆన్‌లైన్ ఎంట్రీలో జరిగిన తప్పులను సరిచేయటకు కొన్నింటికి మాత్రమే ఎడిట్ ఆప్షన్ ఉంది. వాటిని మాత్రమే సరిచేస్తున్నాం. మిగతా వాటిని చేయలేకపోతున్నాం. మిగిలిన వాటికి కూడా ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ కల్పిసే.. ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం. సిలెండర్ బుక్ కుటుంబంలో ఇద్దరి పేరుమీద ఉంటే.. ఒక్కరి పేరుమీద మాత్రమే నమోదు అవుతుంది.

ప్రొఫెసర్ మరణం పీడిత ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఢిల్లీ ప్రొఫెసర్ గొకరకొండ నాగ సాయిబాబా అకాల మరణం పిడిత ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సీపీఐ హుస్నాబాద్ మండల సమితి పక్షాన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబా మరణం దేశంలో ఉన్న తాడిత, పిడిత జాతులకు అత్యంత తీరనీ లోటని, సాయిబాబా కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, ఉద్యమ సహచరులకు ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ ప్రభుత్వం కుట్ర కేసులో సాయిబాబాను జైలుకు పంపారన్నారు. సాయిబాబా ఇక లేరన్న వార్త ప్రజా ఉద్యమ శ్రేణులు శ్రేయోభిలాషులను తీవ్రంగా కుంగ దీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా ప్రజాస్వామిక ఉద్యమాల గొంతుకని, ప్రత్యేకించి పీడిత ప్రజా ఉద్యమాల వాణి సాయిబాబా మరణం విప్లవోద్యమ శ్రేణులకు, భిన్న సామాజిక వర్గాలకు ముఖ్యంగా ఆదివాసి ప్రజా సమూహాక ఉద్యమాలకు అత్యంత తీరని లోటని అన్నారు. ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాల్లో అలుపెరుగని కార్యకర్తగా నాయకుడిగా అగ్ర భాగాన ఉన్నా సాయిబాబా లౌకిక, ప్రజాస్వామిక, ప్రజాతంత్ర విలువల కోసం అవిశ్రాంతంగా కృషి చేశాడని అన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

విజయ దశమి (దసరా) పండుగ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసామని లింగంపేట మాజీ సర్పంచ్ సర్పంచ్ మంగ రేణుకా నర్సింలు తెలి పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, కొలుగురు కరుణాకర్ తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ-తొగుట



దసరా పండుగ సందర్భంగా శనివారం రాత్రి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి కలిసి కండువా, జంబి అందించి అలాయ్ బలాయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-తొగుట

విజయ దశమి దసరా పండుగ సందర్భంగా శనివారం రాత్రి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి జమ్మి అందించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీధర్, బీఅర్ఎస్ జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, మాల మహానాడు యూత్ అధ్యక్షుడు కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

రుణమాఫీ చేసిన రైతులందరికీ తిరిగి రుణాలు ఇవ్వాలి

- రైతు భరోసా పథకం వెంటనే అమలు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల లోపు రుణమాఫీ చేసింది. కానీ తిరిగి రుణాలు అందించడంలో తీవ్ర జాప్యం చేస్తుందని వెంటనే వారందరికీ రుణాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ప్రతి ఎకరానికి రెండు వంటలకు కలిపి రూ.15వేలు ఇస్తానని చెప్పి నేటికీ ఇవ్వకపోవడం సరికాదని వెంటనే రైతు భరోసా పథకాన్ని అమలుచేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి పార్టీ ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తిగా వస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా రూ.2 లక్షల లోపు రుణమాఫిని చేసి తిరిగి రుణాలు వెంటనే అందిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ అయినవారికి రుణాలు అందడం లేదని వెంటనే రుణమాఫీ చేసి రుణాలు అందించాలని కోరారు. అలాగే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ ఉన్నప్పుడు రైతుబంధు పేరుతోటి ఎకరానికి రూ.5వేలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎకరానికి రెండు పంటలకు కలిపి రూ.15వేల చొప్పున ఇస్తామని చెప్పి రైతు భరోసా పేరుతో రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని పది నెలలు పూర్తికావస్తున్న రైతు భరోసా పథకాన్ని అమలు చేయకుండా విధివిధానాలు ప్రకటించకుండా నానుస్తూ వస్తుంది. ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా రైతులకు వెంటనే రైతు భరోసాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పథకానికి కేటాయించిన డబ్బులు అరకొరగా కేటాయించి అందరికీ రూ.2 లక్షల రుణమాఫీని చేస్తామని నమ్మబలికిన ప్రభుత్వం నేడు రైతులను పూర్తిగా మోసం చేసిందని అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు ప్రకటించి రైతులందరికీ రుణమాఫీ చేసి తిరిగి రుణాలు ఇచ్చే విధంగా మార్గదర్శకాలను కిందిస్థాయికి అమలు జరిగే విధంగా చూడాలని కోరారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సంద బోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, కొంగర వెంకట్ మావో, చొప్పరి రవికుమార్, తిప్పారపు శ్రీనివాస్, అత్తిరి శారద, సింగిరెడ్డి నవీన, జాలిగపు శిరీష, తాడూరి రవీందర్, దాసరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే తాగునీరు కలుషితం

- పంచాయతీ సెక్రటరీ, మిషన్ భగీరథ ఏఈ, డీఈలపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు, కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్
- చికిత్స పొందుతున్న బాధితులకు పరామర్శ





నవతెలంగాణ-సంగారెడ్డి, నారాయణఖేడ్‌రూరల్

అధికారుల నిర్లక్ష్యంతోనే సంజీవరావుపేటలో తాగునీరు కలుషితం అయిందని.. నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రెటరీ మిషన్ భగీరథ ఏఈ, డీఈలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు, కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్‌లు డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను సంగారెడ్డిలో, నారాయణఖేడ్‌లో పార్టీ బృందంలో కలిసి వారు వేర్వేరుగా ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అస్వస్థతతో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటి సౌకర్యం అందించాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. కానీ పంచాయతీ కార్యదర్శి, మిషన్ భగీరథ ఏఈ, డీఈ పట్టించుకోకపోవడం వల్లే ఈ ఘోరమైన ఘటన జరిగిందన్నారు. ఇప్పటికే బాయికాడి సాయమ్మ, గొల్ల మహేష్ అనే ఇద్దరు మృతి చెందారన్నారు. కాబట్టి మిగిలిన వారికి మెరుగైన వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పరామర్శించిన వారిలో సంగారెడ్డిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, పి.అశోక్, సంతోష్, నారాయణఖేడ్‌లో జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, ఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి రమేష్, అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్సిరాం ఉన్నారు.

దసరా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు





నవతెలంగాణ-సిద్దిపేట

విజయదశమి పర్వదినం సందర్భంగా సిద్దిపేటలోని ఉమా పార్వతీ సమేత కోటిలింగేశ్వర స్వామి దేవాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శమీ పూజలో పాల్గొన్నారు. కోటిలింగేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నర్సాపూర్, రంగాధంపల్లి, రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తాలో దసరా వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమం హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విజయ దశమి అంటే చెడు పై మంచి విజయం సాధించడమని, శ్రీరాముని చేతిలో రావణుడు ఓటమి పొందిన రోజు, శ్రీరాముడు విజయం సాధించి రామ రాజ్యం వచ్చిన రోజు ఈ విజయ దశమి అని అన్నారు. ఈరోజు పాల పిట్టను చూస్తే మంచి జరుగుతుందని, అందరికి మంచి శుభం జరగాలని, ఈరోజు నుంచి అన్నింటా అందరికి విజయాలు సాదించాలని ఆకాంక్షిస్తున్న అని అన్నారు. సిద్దిపేట అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని, సిద్దిపేట అంటేనే దేశంలో ఒక ప్రత్యేకత ఉందని, 15వ ఆర్థిక సంఘం కూడా సిద్దిపేట స్టీల్ బ్యాంకు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిందని అన్నారు. సిద్దిపేట జిల్లా, రైలు, మెడికల్ కాలేజ్, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, గోదావరి జలాలు తీసుకువచ్చి మన దశాబ్దాల కలను నెరవేర్చుకున్నామన్నారు. రంగనాయక సాగర్ కింద లక్ష ఎకరాలుతో రెండు పంటలు పండిస్తున్నామని, త్వరలో సిద్దిపేట నుంచి తిరుపతికి, బెంగళూరుకు రైలు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలసిన మ్యాకల కనకయ్య



నవతెలంగాణ-మర్కుక్

ఎమ్మెల్సీ కె.నవీన్ రావును, కొండల్ రావులను ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు మ్యాకల కనకయ్య ఆదివా రం హైద్రాబాదులోని ఎమ్మెల్సీ స్వగృహ ంలో మర్యాద పూర్వకంగా ప్రముఖ వ్యాపార వేత ఇనకొండ చంద్రారెడ్డితో కలసి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా విజయ దశమి వేడుకలు





నవతెలంగాణ-మర్కుక్

విజయ దశమి పండుగ వేడుకలు మండలంలోని 16 గ్రామాల్లో శనివారం ఘనంగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగను చేసుకున్నారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరూ వాడ ముస్తాబై శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఆలింగ నం చేసుకుంటూ నమస్కారంతో దసరా పండగ శుభాకాంక్షలు తెలిజేసుకున్నారు.

నవతెలంగాణ-గజ్వేల్





గజ్వేల్ పట్టణంలో ప్రజలు శనివారం దసరా పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక మహంకాలమ్మ టెంపుల్ వద్ద పాలపిట్టను ఏర్పాటు చేసి పట్టణ వాసులు అక్కడ చేరుకొని పాలపిట్టను చూసి ఒకరినొకరు జంబి పెట్టుకొని అలాయి బలాయి చేసుకున్నారు. అనంతరం శ్రీరాముడు, ఏర్పాటుచేసి రాముని చేత రావణాసురుని కటౌట్‌ను దగ్ధం చేసేలా ఏర్పాటు చేశారు. దీన్ని తిలకించడా నికి పట్టణవాసులు భారీ సంఖ్యలో మాంకాలమ్మ టెంపుల్ వ ద్దకు చేరుకొని తిలకించారు. ప్రతి ఏటా ఏర్పాటు చేసిన మా దిరిగానే ఈసారి కూడా వేదిక ఏర్పాటుచేసి గ్రామ పెదలు దసరా ఉత్సవం సంబంధించిన విషయాన్ని వివరించారు. భక్తులు మాంకాలమ్మను దేవాలయంలో దర్శించుకున్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాల్లో ఉదయం పూట ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం జమ్మి వృక్షం వద్ద పూజలు చేసి ఒకరు కొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం విజయదశమి సందర్భంగా గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద గ్రామ పెద్దలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయుధ పూజలు, ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం గ్రామాల్లో పాలపిట్టని చూడడానికి డప్పు వాయిద్యాలతో తండోపతండాలుగా ప్రజలందరూ కొత్త బట్టలు ధరించి పంట పొలాల వైపు వెళ్లారు. అలాగే జమ్మి చెట్టు దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామాల్లోని దేవాలయాలకు వెళ్లిన తర్వాత అందరూ జమ్మిఆకు ఇచ్చిపుచ్చుకుంటూ అలాయి బ లాయి తీసుకుంటూ ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలిజేసుకున్నారు. అందరు జీవితంలో సహనం, ఐక్యత, శాంతిభద్రతలు, సంతోషం వర్ధిల్లాలని కోరుకున్నారు.

2
నవతెలంగాణ
సంగారెడ్డి
సోమవారం | 14 అక్టోబర్ 2024 | www.navatelangana.com

క్రికెటర్ నితీష్‌కుమార్ రెడ్డిని కలిసిన ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

అంతర్జాతీయ క్రికెట్ యువకిశోరం, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని బొల్లారం మున్సిపల్ యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి నగరంలోని పార్క్ హయత్ హెూటల్లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టి-20 మ్యాచ్లో బంగ్లాదేశ్ పై విజయం సాధించిన భారత జట్టులో ఆల్ రౌండర్‌గా నితీష్ కుమార్‌రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి క్లీన్ స్వీప్ చేసి.. హైదరాబాద్‌కు వచ్చిన నేపథ్యంలో ఆయన్ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో టీమిండియా తరఫున మరిన్ని అవకాశాలను పొంది, చక్కని ప్రతిభ కనబరచాలని ప్రవీణ్ రెడ్డి ఆకాంక్షించారు.

ఎమ్మెల్యేను కలిసిన గడ్డపోతారం నేతలు



నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధి నేతలు సోమవారం ప్రత్యేకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటేష్, అగ్రహారం కుమార్, నారా బోయిన శ్రీనివాస్, బృందం పాల్గొన్నారు. అలాగే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, యండిఆర్ ఫౌండేషన్ సలహాదారులు పటాన్చెరువు యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ తదితర నాయకులను వేరువేరుగా కాంగ్రెస్ నాయకులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారబోయిన శ్రీనివాస్, అడ్వకేట్ కే.ప్రదీప్, ఎంపీ విజయ్ కుమార్ ,నాయకుడు సురేష్‌లు పాల్గొన్నారు

హరీశ్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బిక్షపతి

నవతెలంగాణ-జోగిపేట



దసరా పండుగను పురస్కరించుకొని ట్రేడ్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మెన్ మఠం బిక్షపతి మాజీమంత్రి హరీశ్‌రావును కలిశారు. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందించి సత్కరించారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు.

నరోత్తం ఆధ్వర్యంలో దసరా మిలాప్



నవతెలంగాణ-జహీరాబాద్

విజయదశమి పర్వదినం సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం సమక్షంలో దసరా మిలాప్ కార్యక్రమాన్ని పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మస్చెందర్, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, మాజీ సర్పంచ్ లు సిద్దన్న పాటిల్, శంకర్, జగదీశ్వర్,సంతోష్ పాటిల్, క్రిష్ణ, బస్వరాజ్ పాటిల్,శంకర్ నాయక్, అంబునాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులులు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు జిన్నారం విద్యార్థులు

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో గల గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అండర్ 14 రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు గురుకులం ప్రిన్సిపల్ వెంకటనారాయణ తెలిపారు. జిన్నారం గురుకులం క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందిన ఈ విద్యార్థులు.. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ముగ్గురు ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒకరు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు హాజరవుతున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 14 నుంచి 16 వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రదర్శిస్తారన్నారు. డి.కార్తీక్ (ఎనిమిదో తరగతి) లెగ్‌స్పిన్నర్, పునరి రవీంద్రనాథ్ (ఏడో తరగతి) వికెట్ కీపర్ (బ్యాట్స్‌మెన్), ధరావత్ కార్తీక్ (ఏడో తరగతి) ఆల్ రౌండర్, రాథోడ్ ధనుష్ (ఉపిమిదో తరగతి) ఆల్ రౌండర్‌లుగా ఎంపికయ్యారన్నారు.

వేలంలో అమ్మవారి చీర రూ.1 లక్ష



నోట్ల దండ రూ.1,10,000

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని మల్లికార్జుననగర్‌లో దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18వ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా అమ్మవారు ధరించిన చీరను వేలంపాటలో రూ.1 లక్షకు కుమారి కాంక్ష దక్కించు కున్నారు. నోట్ల దండను రూ.1,10,000కు రోహిత్ దక్కించుకున్నారు. అనంతరం డప్పు వాయిద్యాలతో, బాణాసంచా కాలుస్తూ పూనే బ్యాండ్తో అమ్మవారి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు బంటు రవి, రాఘవేంద్ర, పవన్, శ్రవణ్, దత్తు, ఈశ్వర్, రాజశేఖర్, వంశీ, కార్తీక్, సాత్విక్ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ

నవతెలంగాణ-సదాశివపేట



దసరా పండుగ వేడుక సందర్భంగా సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యం లో ఆయుధ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దసరా సందర్భంగా గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీ



నవతెలంగాణ-జోగిపేట

దసరా పండుగను పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు గిఫ్ట్ ప్యాక్‌లను అందేశారు. వార్డు పరిధిలోని కాలనీవాసుల ఇంటింటికి తిరుగుతూ గిఫ్ట్‌లను పంపిణీ చేశారు. కాలనీ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

మన్యారుపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్

నవతెలంగాణ-కోహిర్



మండలంలోని మన్యారుపల్లి గ్రామంలో చేపట్టిన వాలీబాల్ టోర్నమెంట్ ముగిసింది. విజేతలకు మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ఆదివారం రోజున బహుమతులు, నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



తుల్జాపూర్‌కు పాదయాత్ర

నవతెలంగాణ-కోహిర్

మండలకేంద్రంలని పట్లూరు బేస్ శ్రీ భవానీ మాత ఆలయం నుంచి 21 మంది మహిళల బృందం మహారాష్ట్ర లోని ప్రసిద్ధి చెందిన తుల్జాపూర్ భవాని మాతా ఆలయానికి పాదయాత్రగా బయల్దేరి వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జయ జయ నినాదాల మధ్య శనివారం రాత్రి 10 గంటలకు యాత్రను ప్రారంభించారు. 5 రోజుల్లో తుల్జాపూర్ చేరుకొని అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణమవుతామని భవానమ్మ భక్తురాలు నాగమణమ్మ తెలిపారు. ఏ ఆటంకం లేకుండా అమ్మవారి అనుగ్రహంతో 17వ సారి పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు.

జిన్నారంలో ఘనంగా దుర్గామాత పూజలు

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం లో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు నీలం శ్రీలత బృందం, నిర్వాహకులు భవానీ మాత భరత్ బృందం పాల్గొన్నారు.

దసరా సంబురం..

> ఉమ్మడి సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా దసరా ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా సంబురంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమానికి జనం పెద్ద ఎత్తున హాజరై వీక్షించారు.

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నరసింహ గౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ ఏనుగు కవిత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీరంగూడ గుట్టపైన ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. విజయదశమిని పురస్కరించుకొని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం ప్రాంగణంలో వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఈ రావణ దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఇదేవిధంగా ప్రజలందరూ సుఖ శాంతులతో కలిసిమెలిసి ఉండాలని విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని తమ చేతుల మీదుగా జరిపించే అవకాశం కల్పించిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి, గ్రామ పెద్దలకు పుర ప్రముఖులకు ఆయన ప్రత్యేక నమస్సుమాంజలు తెలిపారు. పెద్ద ఎత్తున తరలివచ్చి రావణ దహన కార్యక్రమాన్ని వీక్షించిన ప్రతి ఒక్కరికి ధన్యవా దాలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ఆడపడుచు.. యాంకర్ మధుప్రియ అలరించిన ఆటపాటలు ప్రజలను ఉత్తేజ పరిచాయి. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ నందా రం నరసింహ గౌడ్, 14 వార్డు కౌన్సిలర్ కవిత శ్రీనివాస్ రెడ్డి డీఎస్పీ రవీందర్‌రెడ్డిని ప్రత్యేక శాలువాతో ఘనంగా సత్కరించారు.

అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో అమీన్‌పూర్ చెరువు కట్టపై దసరా సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జెండా ఎగరవేసి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహి ంచారు. తెలంగాణ కళాకారుడు బిత్తిరి సత్తి, ప్రముఖ గా యని మంగ్లీ, ఇంద్రావతి నిర్వహించిన పలు కార్యక్రమా లు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుగా నిర్వహించే విజయదశమి వేడుకలను మున్సిపల్ పరిధిలో ప్రజలందరి సమక్షంలో నిర్వహించడం అభినందనీయ న్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డిలో విజయదశమి వేడుకలు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నేతృత్వంలో అంగరంగ వైభవంగా జరిగాయి. సంగారెడ్డి పట్టణంలోని రామ మందిరంలో జగ్గారెడ్డి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం భజన మండలితో కలిసి రామ మందిరం నుంచి పట్టణ వీధుల గుండా అంబేద్కర్ స్టేడియానికి బయలుదేరి, భజన పాటలు పాడుతూ వెళ్లారు. స్వయంగా జగ్గారెడ్డి భక్తితో పాటలు పాడుతూ, ప్రజల ఆదరణ పొందారు. అంబేద్కర్ స్టేడియంలో జరిగిన వేడుకలు కనుల విందుగా జరిగింది. దుర్గ భవాని మాతను పూజించి శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠ వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి శమీ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్, కృష్ణ చైతన్య, సునీత ఆధ్వర్యంలో పాటలు పాడి ప్రజలను మంత్ర ముగ్ధులను చేశారు. రామాయణంలోని ఘట్టాలను ఆధారంగా చేసుకుని నాట్య ప్రదర్శనలు నిర్వహించి, ప్రజల్లో ఉత్సాహం నింపారు. జగ్గారెడ్డితోపాటు, రాష్ట్ర ఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, జయరెడ్డిలు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఒక గెలుపు కొన్ని అనుభవాలు నేర్పుతాయని, ఒక ఓటమి అనేక అనుభవాలు నేర్పుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు మహబూబ్‌సాగర్ చెరువు కట్ట అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతానని తెలిపారు. రూ.500 కోట్లతో మెహబూబ్ సాగర్ చెరువు కట్టను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తానన్నారు. చెరువు మధ్యలో 126 అడుగుల శివుని విగ్రహాన్ని స్థాపించాలన్నారు. మాజీ గ్రంథాలయ చైర్మెన్ తోపాజీ అనంత కిషన్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా, సీఎం రేవంత్ రెడ్డికి కోరుతానన్నారు. ఈ కార్యక్రమంలో చర్యాల ఆంజనేయులు, కూన సంతోష్, బుచ్చి రాములు, కాంగ్రెస్ నాయకులు, భజన మండలి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జహీరాబాద్ : విజయదశమి పండుగను పురస్కరించుకొని జహీరాబాద్ నియోజకవర్గంలో పోటాపోటీగా కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు స్థానిక క్యాంపు కార్యాలయంలో అలయ్-బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజవర్గ, మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మెన్‌లు, డైరెక్టర్లు, మాజీ ఆత్మ చైర్మెన్లు, డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు, మాజీజి కౌన్సిలర్లతో పాటు పలువురు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా సెట్విన్ చైర్మెన్ ఎస్.గిరిధర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అలయ్-బలయ్ నిర్వహించగా.. మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చంద్రశేఖర్ తన క్యాంపు కార్యాలయంలో అలయ్-బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాంతో నాయకులు ఎవరి వద్దకు వెళ్లాలని సమాలోచనలో పడిపోయారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్‌రెడ్డి కార్యాలయంలో మాజీ టీఎస్ ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, శ్రీకాంత్ రెడ్డి, నాగిరెడ్డి, జగదీష్ రెడ్డి, మల్లికార్జున్, నరసింహారెడ్డి, బిజీ సందీప్, మల్లికార్జున్ రెడ్డి, జ్యోతి, రాజుతోపాటు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నియోజకవర్గం ఇన్చార్జి, మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ కార్యాలయంలో పార్టీ కోహిర్ మండలాధ్యక్షులు రామలింగారెడ్డి, హనుమంతరావు పాటిల్, రాములు యాదవ్, మహమ్మద్దూద్, నర్సింలు చంద్రకాంత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్ : విజయానికి ప్రతీక దసరా పండుగ అని అన్నారు. మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో గ్రామస్తులతో కలిసి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ జి అంజయ్య జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు ఐక్యతకు, సోదరభావానికి ప్రతీకలుగా ఉండి ప్రజలు కలిసిమెలిసి జీవించడానికి ఉపయోగపడుతాయన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రపురం భారతినగర్ డివిజన్లో మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో దసరా పండుగను ఘనంగా జరిపారు. కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. పలు కాలనీలు, ప్రాంతాల్లో కనుల పండుగ్గా జరిగిన రావణ దహన కాండ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కుల మతాలకు అతీతంగా హిందువులకు క్రైస్తవులు, ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు.

మనూర్ : నాగలిగిద్ద, మనూర్ మండలాల పరిధిలోని గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా జరిపారు. బాజా భజంత్రీలతో ప్రజలందరూ కలిసి జమ్మి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం ఒకరికొకరు అలయ్-బలయ్ చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. బోరంచ జానపదుల కార్యక్రమం చేస్తూ ఉత్సాహంగా గడిపారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంతోపాటు పలు గ్రామాల్లో దసరా వేడుకలను కన్నుల పండుగ నిర్వహి ంచారు. తాంబేలు గుట్ట వద్ద శమీ పూజ కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా చేపట్టారు. అంతకు ముందు జిన్నారం నడిబొడ్డున ధ్వజారోహణ నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటుచేసిన దుర్గామాత దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానికంగా గల రామాలయంతో పాటు హనుమాన్ మందిరం, వనదుర్గాదేవి మందిరాల వద్ద కోలాహలం కనిపించింది.

న్యాల్‌కల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలను సంబురంగా నిర్వహించారు. గ్రామస్తులందరూ కలిసి డప్పు చప్పులతో వీధుల గుండా ఆలయాల వద్ద వెళ్లారు. అక్కడ జమ్మి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం దుర్గామాత ఆలయాలను సందర్శించిజమ్మి ఆకును సమర్పించారు. ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకొని జమ్మి ఆకు ఇచ్చి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, చంద్రప్ప, కిరణ్ కుమార్‌గౌడ్, మండల ప్రజలు యువకులు ఉన్నారు. జహీరాబాద్‌లోని క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే మాణిక్ రావును పలువురు మండల నాయకులు కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్, రాజ్ కుమార్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

మిర్జాపూర్ (ఎన్) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డిని ఆయన స్వగృహంలో పలువురు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు ఆత్మీయంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో జహీరాబాద్‌రూరల్ సీఐ జక్కుల హనుమంతును పలువురు యువకులు ఆప్యాయంగా కలిసి పండుగ శుభాకాంక్షలు చెప్పారు. వారిలో పలు గ్రామాల నాయకులు శివరాజ్, కిరణ్‌కుమార్ గౌడ్, సమీయోద్దీన్, సందీప్ తదితరులున్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవీ నవరాత్రులు ముగియడంతో పట్టణంలోని దుర్గామాత ఆలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీరామ కళామందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గామాత అమ్మవారిని గాంధీ చౌక్ మీదుగా వాహనంపై దుర్గమ్మ మందిరం వద్దకు తీసుకువచ్చారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి రావణ దహనంతో దసరా వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్, బీఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, చింత సాయినాథ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి.. అనంతరం అలయ్ బలయ్‌తో ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




















కేతకిని సందర్శించిన బీదర్ సౌత్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఝరాసంగం



అష్ట తీర్థాలకు నిలయమైన పార్వతీ సమేత శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయాన్ని ఆదివారం బీదర్ సౌత్ ఎమ్మెల్యే శైలేందర్ బెల్దలే కుటుంబ సభ్యులతో సందర్శించారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించెల్లించు కున్నారు. అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు శాలువా పూల మాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



ఈనెల 19, 20 తేదీల్లో జహీరాబాద్‌లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మహాసభల ఆహ్వాన సంఘం చైర్మెన్ బి. రాంచందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్ భవన్లో నిమ్జ్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 19, 20 తేదీల్లో జహీరాబాద్ పట్టణంలోని కామ్రేడ్ ప్రకాష్‌నగర్‌లో గల శెట్కార్ కళ్యాణ మండపంలో ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ సభకు పేద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలో అనేక ఉద్యమాలు నిర్వహించి, ప్రజల పక్షాన నిలిచిన పోరాట చరిత్ర సీపీఐ(ఎం)కు మాత్రమే ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తుల్జరం, నరేష్, నిమ్జ్ నాయకులుశంకర్, రాజు, గోపాల్, నర్సిములు, బాలయ్య, అంజమ్మ, తుల్జమ్మ తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-జిన్నారం

మాజీ ఎస్ఐ పల్లేటి నాగేశ్వరరావు, సరోజ దంపతుల కుమారుడు, కోడలు రవికుమార్, అరుణ నూతన దంపతులను మాజీ ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్ ప్రత్యేకంగా ఆశీర్వదించారు. హైదరాబాద్‌లో జరిగిన పెళ్లి వేడుకకు హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భం గా జిన్నారం మాజీ ఎస్ఐ పల్లేటి నాగేశ్వరరావు కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, సోలక్‌పల్లి గోపాల్ రెడ్డి, నారా గౌడ్, అనంతగిరి, శ్రీనివా స్, సుధాకర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి





- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి

నవతెలంగాణ-కొల్చారం

క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో యువత ముందుకు సాగుతూ లక్ష్యాలను చేరుకోవాలని కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. గత వారం రోజులుగా చిన్న ఘనపూర్ గ్రామంలో జరిగిన జీపీఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చిలుముల సుహాసిని రెడ్డి తో కలిసి విజేతలకు రూ.50వేలు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. అలాగే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ తమ వంతు సహకారం అందించడం సంతోషకరమన్నారు. క్రీడల్లో గెలుపొందిన జట్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్, నాయకులు సావిత్రి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అశోక్, నాగయ్య, లక్ష్మీపతి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
సోమవారం | 14 అక్టోబర్ 2024 | www.navatelangana.com

వీర హనుమాన్ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో అక్టోబర్ 15 నుంచి జరిగే వీర హనుమాన్ ప్రథమ వార్షికోత్సవానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను గ్రామస్తులు అందజేశారు. వార్షికోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని ఆయనను వారు కోరారు. అక్టోబర్ 15, 16, 17 తేదిల్లో ఆలయ ఉత్సవాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పబ్బ శ్రీనివాస్ గుప్తా, జూకంటి శోభన్, బుడ్డ ప్రదీప్, నాగరాజు, మల్లేష్, బుడ్డరాజు, మచ్చ శ్రీనివాస్, ఉపాధ్యాయులు చల్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాల ద్వారా వడ్లు కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వము ఐకేపీల ద్వారానే రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేసేలా తగు చర్యలు చేపట్టాలని మండల రైతులు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఐకేపీలను తొలగించి పీఏసీఎస్ మార్కెట్ కమిటీల ద్వారానే వడ్లు కొనుగోలు చేస్తున్నారని ఆ పద్ధతిని తొలగించాలని రైతులు వేడుకుంటున్నారు. పీఏసీఎస్ ద్వారా వడ్లు కొనుగోలు చేసినట్లయితే రైతులు వడ్ల కుప్పల కాడ కావలి కాసే పరిస్థితి ఏర్పడుతుందని త్వరగా తూకం జరగదని, రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని తూకంలో మోసాలు జరుగుతున్నాయని, రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువగా ఉంటుందని ఇష్టం వచ్చిన రీతిలో తూకములు చేస్తారని దానివలన రైతులు నష్టపోతారని రైతులు వాపోతున్నారు. ఐకేపీ ద్వారా కూడా వడ్లు కొనుగోలు చేసినట్లయితే రైతుల నుంచి వడ్లను త్వరగా సేకరించవచ్చున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి ఐకేపీల ద్వారా వడ్లు కొనుగోలు చేసేలా తగు చర్యలు చేపట్టాలని రైతులు వేడుకుంటున్నారు.

ఐకేపీ సెంటర్లను వెంటనే ప్రారంభించాలి



వడ్ల కొనుగోలు కేంద్రాలను ఐకేపీ సెంటర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వెంటనే పున్ణ ప్రారంభిం చాలని వేడుకుంటున్నాను. గతంలో ఐకెపి సెంటర్ల ద్వారా వడ్ల కొనుగోలు జరిగేదని వాటిని కేసీఆర్ ప్రభుత్వం తొలగించిందని, ఐకేపీ సెంటర్లను తొలగించడం ద్వారా రైతులు అనేక నష్టాలకు గురవుతున్నారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఐకేపీ సెంటర్లను ప్రారంభించాలని కోరుకుంటున్నాను.

-బందారి నరసింహులు,
రైతు నిజాంపేట

ఘనంగా దసరా పండుగ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దసరా వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుల మధ్య కోలాహలంగా పండుగను చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు ఎడబోయిన మధుసుధన్ రెడ్డి, సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, అంజయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరాస్వామి, నారాయణ రెడ్డి, సరోజన, నర్సింహాలు, తదితరులు, పాల్గొన్నారు.

రేణుక మాత ఆలయానికి విరాళం

నవతెలంగాణ-నిజాంపేట్



మండలంలోని నస్కల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ ఆలయానికి అర్చకులుగా నస్కల్ గ్రామానికి చెందిన దేశెట్టి యాదగిరి ఏడాది పాటు పూజారిని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. అలాగే చల్మెడ గ్రామానికి చెందిన నాలం విజయ్ 14 తులాల వెండి తోపాటు మాణిక్యాలను విరాళాల రూపంలో బహుకరించారు. ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మి గౌడ్, వెంకట్ స్వామి గౌడ్, వంశీ గౌడ్, నరస గౌడ్, ఎర్ర గౌడ్, ప్రవీణ్ గౌడ్, అంజా గౌడ్, రామా గౌడ్, ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన దసరా శరన్నవ రాత్రోత్సవాలు



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల్లో తొమ్మిది రోజుల పాటు జరిగిన దసరా శరన్నవ రాత్రోత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి. చివరి రోజు శ్రీరాజ రాజేశ్వరి ఆలంకారంతో అమ్మవారు పసుపు రంగు వస్త్రాలతో దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకోగా, వేద బ్రహ్మణులు గుమ్మడి కాయలు కొట్టి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని పల్లకి పై ఉంచి, గోకుల్ షెడ్డు నుంచి ఊరేగింపుగా బయలు దేరారు. దుర్గామాతకు జై అంటూ శోభాయాత్ర కొనసాగింది. దుర్గమ్మ ఆలయం ముందు మంజీర నదిలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మార్ధనం చేశారు.

జనారణ్యంగా ఏడుపాయల

ఎల్లలు దాటి తరలి వచ్చిన భక్తులతో ఆదివారం ఏడుపాయల కిటకిట లాడింది. గర్భగుడిలోని అమ్మవారిని దర్శించుకొని బోనా లు తీసి, ఒడి బియ్యం పోసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు వేల సంఖ్యలో రావడంతో సత్రాలు దొరకక, చెట్ల క్రింద టెంట్లు వేసుకొని, విందులు చేసుకున్నారు.

దుర్గామాత రథోత్సవ శోభాయాత్ర



నవతెలంగాణ-వెల్దుర్తి

విజయదశమి పర్వదినాల్లో తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత ఆదివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణం నుంచి ప్రధాన వీధుల గుండా దుర్గామాత రథోత్సవ శోభాయాత్ర బ్యాండ్ మేళాల మధ్య కన్నుల పండుగ అంగరంగ వైభవంగా భక్తుల హారతుల మధ్య దుర్గ మాత భక్తులు ఊరేగింపు చేశారు. అనంతరం దేవతల చెరువులో నిమజ్జనం చేశారు.

దుర్గామాత నిమజ్జనోత్సవం



నవతెలంగాణ-కొల్చారం

దుర్గామాత నిమజ్జనోత్సవం ఉత్సవాల్లో భాగంగా గ్రామస్తులు దుర్గాదేవిని ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పైతర గ్రామ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ పురోహితులు కృష్ణ త్రిపాఠిచార్యులు మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులు గ్రామస్తులందరికీ ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. గత తొమ్మిది రోజులుగా పైత్యం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపాల వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు అందుకున్నారు. అమ్మవారు శోభాయాత్ర ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక వాహనంపై అమ్మవారి విగ్రహాన్ని ఉంచి శోభాయాత్రగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తులకు దర్శనం ఇచ్చారు. శోభ యాత్రలో భవాని దీక్షపరులు, భజనలు చేస్తూ అమ్మవారి కీర్తనలతో శోభాయాత్రను కొనసాగించారు. శోభాయాత్రలో జయ జయ ధ్వానాలతో ప్రధాన వీధులన్నీ మారుమోగాయి. భక్తులు విశేష సంఖ్యలో శోభాయాత్రను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ హాస్య నటుడు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలోని మార్కండేయ దేవాలయం పక్కన బురుజు ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి మండపానికి ప్రముఖ హాస్య నటుడు ఆర్ఎస్‌నంద (సదన్న) దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు గుండు రవితేజ, పెద్ది అశోక్, దీకొండ మహేష్, అజ్జ సుమన్, సూరం ప్రసాద్, మల్లికార్జున్, ఇప్పకాయల శ్రీహరి, భైరి ప్రకాష్, లిఖిత్, తదితరులు పాల్గొన్నారు.

కార్యసిద్ధితో దేన్నైనా సాధించవచ్చు

- ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన పలువురికి సన్మానం
- మండల విద్యాధికారి అరికల యాదగిరి



నవతెలంగాణ-వెల్దుర్తి

కార్యసిద్ధితో దేనినైనా సాధించవచ్చు అని ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన పలువురిని ఆదర్శంగా తీసుకోవాలని మండల విద్యాధికారి కరికల యాదగిరి ఎస్‌జీటీయూ ప్రధాన కార్యదర్శి అరికల వెంకటేశం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపిక అయినా వెల్దుర్తి పట్టణానికి చెందిన ముల్క రవీందర్, కొంగోడుకు చెందిన దంపతులు స్వప్న, శేఖర్‌లను కుటుంబ సభ్యులతో కలిసి శాలువులతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గురువులంటే సమాజానికి మంచి నైపుణ్యమైన మేధావులను తయారు చేసి దేశానికి పంపడమే గురువు గురుతరమైన బాధ్యతని ఆ బాధ్యతను చక్కగా నిర్వహించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. భావితరాలకు యువత అడ్డు దారుల్లో వెళ్లకుండా తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండా తల్లిదండ్రులు ఇటు సమాజం మెచ్చే విధంగా మంచి బాటలో నడుచుకొని తమ విలువైన జీవితాన్ని సమయాన్ని వృధా కాకుండా పది మందితో పాటు సమాజానికి మేలు చేసే విధంగా ప్రతి ఒక్కరిని తమ తమ మార్గాలను ఎంచుకునే విధంగా మంచి స్థానంలో ఉండే విధంగా తయారు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంధకారంలో నిజాంపేట మండల కేంద్రం

- పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు
- పట్టించుకోవాలని గ్రామస్తుల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోనీ జాతీయ రహదారిలో వీధిలైట్లు లేక చిమ్మన చీకట్లో మండల కేంద్రం, గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. దసరా పండుగ సందర్భంగా లైట్లు వేస్తారేమో అనుకోని గ్రామస్తులు ఎంతో సంబరపడిపోయారు. తీరా చూసేసరికి లైట్లు లేకపోవడంతో చిమ్మని చీకట్లో మండల కేంద్రం ఉండడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరుపక్కల షాపింగులు ఉండడం వలన వాటిలైట్ల ద్వారా కొంచెం వెలుతురు కనిపిస్తున్నది. వచ్చిపోయే వాహనాలా లైట్లు కొంచెం వెలుతురు ఇస్తున్నందున దారి కనిపిస్తున్నది. చిన్న చిన్న గ్రామాల్లో లైట్లతో విరజిల్లుతుండగా మండల కేంద్రంలో లైట్లు లేకపోవడం చాలా బాధాకరం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా మండల స్థాయి అధికారులకు జిల్లా స్థాయి అధికారులకు పత్రికా ప్రకటనల ద్వారా మొరపెట్టుకున్నామని పట్టించుకోవడం లేదనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. గ్రామపంచాయతీ అధికారులను వివరణ కోరగా గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉండడం వలన లైట్లు వేయలేకపోతున్నామని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మండల కేంద్రంలో లైట్లు వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా మృతి దేశానికి తీరనిలోటు

- జనవాణి డైరెక్టర్, సామాజిక కార్యకర్త జెర్ర ప్రతాప్

నవతెలంగాణ-రాయపోల్



కవి రచయిత మేధావి ప్రొఫెసర్ సాయిబాబా మృతి భారతదేశానికి తీరని లోటని జనవాని డైరెక్టర్, సామాజిక కార్యకర్త జెర్ర ప్రతాప్ అన్నారు. ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబా పది ఏండ్ల కాలంలో 90శాతం అంగవైకల్యంతో ఎంతో నరక అనుభవించాడు. మతతత్వ బీజేపీ చెయ్యని నేరానికి పదేండ్లు జైల్లో ఆయనను బంధించారన్నారు. మతోన్మాదులు జార్జి రెడ్డిని ఎలా హత్య చేశారో సాయిబాబాను కూడా అలాగే హత్య చేశారన్నారు. సమాజానికి విలువలు నేర్పించే ఒక సామాజిక ప్రొఫెసర్ అయినందుకే కదా జీనా హై తో మరణా సిఖో కదం కదంబకే కదా ప్రొఫెసర్ సాయిబాబా. సాయిబాబా ఎప్పుడు మాలాంటి సామాజిక కార్యకర్తల గుండెల్లో పదిలంగానే ఉంటారు. మీరు ఎప్పుడూ చిరంజీవిలే మీ అమరత్వం వృధా కాదు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన పౌర హక్కు నేతలు, జర్నలిస్టులు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులను నిర్బంధించి దేశద్రోహం కేసులు పెడుతూ చిత్రహింసలు గురి చేస్తూ హత్యలు చేస్తున్నారు. నిజాన్ని నిర్భయంగా మాట్లాడితే జీర్ణించుకోలేని ప్రభుత్వాలు మేధావులను ప్రశ్నించ కుండా పనిచేస్తుందన్నారు. నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వాలు చేసే తప్పులను ప్రశ్నిస్తే మాత్రం జైలు శిక్షలు దాడులు హత్యలు బహుమతిగా ఇస్తున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడమే నేరంగా ప్రభుత్వాలు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. చివరికి ఆయన అలాంటి నేరం చేయలేదని విడుదల చేశారు. మానసికంగా శారీరకంగా వేధించి ఆయన మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ప్రొఫెసర్ సాయిబాబా భౌతికంగా దూరమైన ఆయన ఆశయాల రూపంలో జీవించి ఉంటాడన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం

- పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



నవతెలంగాణ-పాపన్నపేట

ఉపాధ్యాయ సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, పుల్లం దామోదర్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా ఏడుపాయలకు వచ్చి వారు దుర్గమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. త్వరలో రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం టీచర్లు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పీఆర్టీయూ అభ్యర్థులను గెలిపించడాని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పీఆర్టీయూ అధ్యక్షులు నుంకరి క్రిష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖను ఘనంగా సన్మానించారు. పత్రిక సంపాదక వర్గ సభ్యులు వెంకట్ రాం రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, దుర్గయ్య, సాయిలు, రాజు, సురేష్, మెదక్ ,పాపన్నపేలు, టేక్మాల్,మడలాల ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, టీచర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం పూలమాల తెంపేసీ..

- లక్ష్మీపూర్‌లో మద్యం మత్తులో యువకుడు హల్చల్
- అంబెద్కర్ యువజన సంఘాల అందోళన
- సీఐ చోరవతో సద్దుమణిగిన అందోళన
- ప్రాయశ్చిత్తంతో యువకుడు పాలాభిషేకం..







నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో మద్యం మత్తులో యువకుడు అంబేడ్కర్ విగ్రహం పూలమాల తెంపేసిన ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానిక అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు, యువత పూలమాల తెంపేసిన యువకునిపై తగిన ప్రాయశ్చిత్తం చేయాలని ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అందోళన చేపట్టారు. స్థానికులు వివక్ష చూపడంతో వివాదం కాస్త పోలీస్ స్టేషన్‌కు చేరింది. సమాచారం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్ చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, ఏఎస్ఐ శంకర్ రావుతో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అంబేడ్కర్ విగ్రహం పూలమాల తెంపేసిన యువకునిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని అంబేడ్కర్ యువజన సంఘాల సభ్యులు పట్టబట్టడంతో సీఐ శ్రీనివాస్ గ్రామంలోని ఇరువర్గాలతో మాట్లాడి అందోళనను సద్దుమణిగించారు.

అత్మగౌరవంతో జీవనం సాగించాలి
-సీఐ శ్రీను

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులకి వచ్చి వినియోగించుకుంటున్న తరుణంలో వివక్షతో జీవనం సాగించడం అవివేకమని సీఐ శ్రీను గ్రామస్తులకు సూచించారు. ప్రపంచ దేశాలు డాక్టర్ బిఆర్ అంబద్కరుడిని మహానీయుడిగా కోలుస్తున్నాయని..స్వేచ్ఛాయుత జీవనం అయన పలితమేనని సీఐ తెలిపారు. కుల, మత, వర్గ విబేదాలతో వివక్ష చూపకుండా మానవులమనే జ్ఞానంతో బేషజాల్లేకుండా అందరూ కలిసిమెలిసి జీవనం సాగించాలని సీఐ తెలిపారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

ప్రాయశ్చిత్తంతో యువకుడు పాలాభిషేకం..

మద్యం మత్తులో అంబేద్కర్ విగ్రహం పూలమాల తెంపేసిన యువకుడు ప్రాయశ్చిత్తంతో గ్రామస్తుల సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి క్షమాపణ కోరారు.

కఠిన చర్యలు అమలు చేయాలి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు తరుచుగా దేశంలో ఎక్కడో చోట అవమానాలు చోటుచేసుకుంటున్నాయి. అంబేద్కర్ విగ్రహాలపై అగ్రవర్ణాల కులాలు వివక్ష చూపుతూనే ఉన్నాయి. చట్టపరమైన చర్యలు చేపట్టాల్సిన అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అంబేద్కర్ విగ్రహాల వద్ద చోటుచేసుకుంటున్న ఘటనలపై కఠిన చర్యలు అమలు చేయాలి.

-దీటీ బాలనర్స్,ఏఐఏవైఎస్ మండలాధ్యక్షుడు, బెజ్జంకి

ఘనంగా దసరా పండుగ సంబురాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మంచితనమే ఆయుధంగా దుష్టశిక్షణ శిష్ట రక్షణ గావించి విజయ సుదినం విజయదశమి పండుగను శనివారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని ప్రజలు ఆనందమయమై ఘనంగా విజయదశమి పండుగ నిర్వహించుకున్నారు. సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెడు ప్రవృత్తిపై, అధర్మత్వంపై, ధర్మ విజయ కేతనానికి ప్రతికగా చేసుకునే పండుగ సకల జనులకు విజయాన్ని చేకూర్చిన పండుగ విజయదశమి, ఈ పర్వదినాన పాపం షమీ, శత్రువినాశనం, అనే సూక్తితో పూజారులతో కలిసి అడవికి వెళ్లి జంబి చెట్టు తెచ్చి గ్రామాల్లో ప్రధాన వీధుల్లో పెట్టి పూజ చేసిన అనంతరం నూతన వస్త్రాలు ధరించిన ప్రజలంతా ఏడాది పాటు జరిగిన లోటు పాట్లను నెమరు వేసుకుంటూ ఈ ఏడాది సుభిక్షంగా ఉండాలంటూ కోరుతూ జంబి ఆకులతో ఒకరినొకరు ఆ లింగనం చేస్తూ ఆప్యాయతంగా పలకరిస్తూ పరావదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. సాయంత్రం మండల కేంద్రంలో వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలో రావణాసురుని దహనం మానేపల్లిలో మాసాయిపేటలో రావణాసురుని దహనం చేశారు.

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో 19 వార్డ్ కౌన్సిలర్ గుంటూకు శిరీష రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా వేడుకల్లో గజ్వేల్ బీ ఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరికీ చెడుపై మంచి సాధించిన ప్రతీకగా దసరా పండుగ అన్నారు. ఈ విజయదశమి పండుగ ప్రజలందరికీ విజయాలు కలగాలని అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, సిరిసంపదలతో తులతూగాలని భగవంతుని ప్రార్థిస్తూ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

విజయ దశమి వేడుకల్లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

విజయ దశమి దసరా పండగ సందర్భంగా కాంగ్రెస్ దుబ్బాక నియోజక వర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తుక్కాపూర్ గ్రామంలో పాల్గొని దసరా పూజలు శనివారం నిర్వహించారు. గ్రామస్థులతో కలిసి అలాయ్ బలాయ్ లో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో తొగుట ప్రజలతో దసరా పండగ ఉత్సవాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా పండుగలో హిందు సాంప్రదాయ, సంస్కృతి చాటుతుందన్నారు. విజయ దశమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలనీ కోరారు. దసరా పండుగలో హిందు సాంప్ర దాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పర్వదినాన్ని ప్రజలందురు సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో చేసుకోవాలని ఆకాంక్షించారు. చెడు ఎంత శక్తివంతమైన చివరికి మంచి విజయం సాధిస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీసులు, ప్రజల దీవెన ఎల్లపుడు ఉండాలని ఈ దసరా పండుగ ప్రజలం దరికి మరిన్ని విజయాలు అందించాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
సోమవారం | 14 అక్టోబర్ 2024 | www.navatelangana.com

ప్రొఫెసర్ సాయిబాబా మరణం బీజేపీ ప్రభుత్వ హత్యే!



- ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 90 శాతం వికలాంగుడైన సాయిబాబాను అమానుషంగా జైలు పాలు చేసి ఆయన ఆరోగ్యం క్షీణించేలా చేసి మరణానికి కారణమైందని ప్రజా సంఘాల నాయకులు మేకల వీరన్న యాదవ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సాయిబాబా అకాల మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. .సాయిబాబా మరణం దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ తీరని లోటని అన్నారు. ఆదివాసి హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, పేదరిక నిర్మూలన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రజల హక్కుల కోసం ప్రశ్నించినందుకు బీజేపీ ప్రభుత్వం ఆయనను అక్రమంగా అరెస్టు చేసి 9 ఏండ్ల పాటు జైలులో నిర్బంధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. 9 ఏళ్ల అనంతరం నిరపరాధి అంటూ కోర్టు తీర్పునిస్తూ విడుదల చేసిందని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కెర సంపత్ కుమార్, కొయ్యడ కొమురయ్య, గాదెపాక రవీందర్, మారపల్లి సుధాకర్, బత్తుల చంద్రమౌళి, గడిపే మల్లేశ్, అయిలేని సంజీవరెడ్డి, నాంపల్లి సమ్మయ్య కాదాస్ నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంకు చెందిన కాంగ్రెస్ నాయకులు హకీమ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఆదివారం ఆయన నివాసంలో పరామ ర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని పలు సూచన లు, సలహాలు ఇచ్చారు. ఆరోగ్య రిపోర్టులను డాక్టర్ యాదవ రెడ్డి పరిశీలించారు.

కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్

దసరా పండుగ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌ను ఆదివారం మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కలిసి దసరా సందర్భంగా జంబి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్సీకి కేసీఆర్ సూచించారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి పై పలు విషయాలు చర్చించినట్లు తెలిసింది.

దసరా పండుగ సందర్భంగా మంచినీళ్ల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

తంజీముల్ మసాజిద్ సిద్దిపేట వారి అధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా నర్సాపూర్ చౌరస్తా వద్ద మంచి నీళ్ల సౌకర్యంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో తంజీం సుప్రీం కమిటీ అధ్యక్షులు ఫారూఖ్ హుస్సేన్, తంజీములు మసాజిద్ అధ్యక్షులు జియావుద్దీన్ ఆసిఫ్, గౌరవ అధ్యక్షులు అలీమ్ సర్వార్, గౌస్ మొయినుద్దీన్, ఆదాబ్ మోయిజ్, సజ్జు, సుబూర్, రియాజ్, మజ్జు, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- రాయపోల్

రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దసరా పర్వదినాన అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గామాత కృప, ఆశీర్వాదంతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలందరూ పాడి పంటలతో, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ ఏడాది వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుసాయి. చెరువులు కుంటలు జలకల సంతరించుకున్నాయి. రైతులందరూ మంచి పంటలు పండించుకోవాలన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ మీ అందరి కుటుంబాలలో విజయాలు కలగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పీటీసీ లింగంపల్లి యాదగిరి, నాయకులు ఇప్ప దయాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, జగపతి రెడ్డి, చిన్న స్వామి, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహాల నిమర్జనం



నవతెలంగాణ-మర్కుక్

దసరా నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లిలో శనివారం, చేబర్తి, మర్కుక్, పాములపర్తి, దామరకుంట, కర్కపట్ల, కాశిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాల ఊరేగింపు ఆదివారం కనుల పండుగగా కొనసాగింది. అంతకుముందు దుర్గామాత విగ్రహాలకు నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళల కోలాటాలు, భజనలు, యువత ఆనందోత్సవాల మధ్య టపాసుల మోతతో ఊరేగింపుగా చెరువులకు తరలించారు. అనంతరం దుర్గామాత విగ్రహాలకు పూజలు నిర్వహించి నిమర్జనం చేశారు. కార్యక్రమంలో ఆయా ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

మద్దూరు పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ



నవతెలంగాణ-మద్దూరు

విజయదశమి సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై షేక్ మహబూబ్, ఆధ్వర్యంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఎస్సై అరుణ్ కుమార్, ఏఎస్ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, కానిస్టేబుల్ క్రాంతి, నరేష్, సిద్ధార్థ, అర్చకుడు పానుగంటి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు

విద్యుద్ఘాతంతో చిన్నారి మృతి


(ఫైల్)

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం పోతారం (జె) గ్రామంలో శనివారం రాత్రి ప్రాంతాన దుర్గా మాత నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన డీజే వద్ద తేలి ఉన్న కరెంటు వైరుకు తగిలి విద్యుద్ఘాతానికి గురై ఏడేళ్ల చిన్నారి మృతి చెందింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మాతాశిశు ఆసుపత్రిలో సౌకర్యాలు ఏవి..?

- ఓపీ కి మాత్రమే పరిమితమైన ఆసుపత్రి





నవతెలంగాణ-గజ్వేల్

మాతా శిశు ఆసుపత్రిలో సౌకర్యాల విషయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోనట్లు కనిపిస్తుంది. ఆసుపత్రి ప్రారంభించి ఏడాది గడుస్తున్న కేవలం రక్త పరీక్షలకు పరిమితమైంది. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేసి వదిలేస్తున్నారు. ఆపరేషన్లు మాత్రం మాతా శిశు ఆసుపత్రిలో చేయడం లేదు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం గజ్వేల్ పట్టణంలో రూ34.22 కోట్లతో మాతా శిశు ఆసుపత్రిని ఏర్పాటు చేసింది. కోట్లాది రూపాయలతో నిర్మించిన మాతా శిశు ఆసుపత్రి కేవలం ఓపీ సేవలు మాత్రమే అందిస్తుంది. గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజు ఓపీ సేవలను అందిస్తూ వివిధ రకాల పరీక్ష చేస్తున్నారు.కేసీఆర్ ప్రత్యేక చొరవతో తీసుకొని నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం ప్రభుత్వ వసతులు కల్పించకపో వడంతో పూర్తిస్థాం యిలో అందుబాటులోకి రాలేకపో తుంది. కేవలం ఓపీకే పరిమితం అవుతుంది. గత ఏడాది అక్టోబర్లో అప్పటి ప్రభుత్వం దీని ప్రారంభించింది. ఏడాది గడుస్తున్నా మాతా శిశు ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకు రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కాని వైద్యాధికారులు ఈ విషయంలో స్పందించడం లేదు. మాతా శిశు ఆసుపత్రిలో ఓటి, లేబర్ రూమ్‌లో కావలసిన పరికరాలు పూర్తిస్థాయిలో సమకూర్చలేదు. దీంతో ప్రసూతి సేవలకు గజ్వేల్ లోని జిల్లా దావకాలకు వెళ్లక తప్పడం లేదు. ప్రసూతి వైద్యం కోసం ప్రత్యేకంగా ఆస్పత్రి ఉండాలని ఉద్దేశంతోనే కేసీఆర్ మాత శిశు ఆసుపత్రిని నిర్మించారు. ప్రస్తుతం జిల్లా ఆస్పత్రిలోని ప్రసూతి వైద్యం అందిస్తున్నారు. ప్రతినెల జిల్లా ఆస్పత్రిలో సుమారు 400 పైగా ప్రసవాలు జరుగుతున్నాయి. ఈ ఆసుపత్రికి సమీప జిల్లాల్లో నుంచి పెద్ద ఎత్తున గర్భిణీ స్త్రీలు ఇక్కడికి వస్తున్నారు. దీంతో ఆసుపత్రిలో రోజురోజుకు రద్దీ పెరుగుతుంది. ఇదే ఆసుపత్రికి నిత్యం వివిధ ప్రాంతాల నుంచి గర్భిణీ స్త్రీలు పరీక్షల కోసం వస్తున్నారు. నూతనంగా నిర్మించిన మాతా శిశు ఆసుపత్రిలో సరిపడా పరికరాలను సమకూర్చుటలో ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఇటీవల జరిగిన శాసనమండలి సమావేశాల్లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ దృష్టికి స్థానిక ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి తీసుకపోయారు. దీనిపై మంత్రి స్పందిస్తూ సౌకర్యాలను సమకూర్చమని సమాధానం ఇచ్చారు. ఇప్పటి వరకు అమలు కావడం లేదు.

ప్రొపెసర్ సాయిబాబ మరణం రాజ్యం చేసిన హత్యే!

- గజ్వేల్‌లో ప్రజా సంఘాలు నివాళులు



నవతెలంగాణ-గజ్వేల్

దళిత అదివాసి పిడిత ప్రజల హక్కల కొసం పొరాడిన పాపానికి, చెయని నేరానికి తొమ్మిది ఏండ్ల పాటు జైలులో నిర్బంధించి అనారోగ్యానికి కారణమై సాయిబాబా మరణాన్ని రాజ్యం చెసిన హత్యేనని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. అదివారం గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్‌లో ప్రొపెసర్ సాయిబాబా, సినియర్ జర్నలిస్టు కొల్పుల శ్రీ నివాస్ ల చిత్రపటాలకు ప్రజా సంఘాల పూలమాలలు వెసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాం గుడైన ప్రొఫెసర్ సాయిబాబాను ఏండ్ల తరబడి జైలులో ఉంచి నారకయాతన పెట్టినార న్నారు. వేల మందికి హితొపదేశం చేసిన ప్రొపెసర్‌ను సూచి ఓర్వలేక రాజ్యం కుట్రపన్ని కటకటాల పాలు చేసిందన్నా రు.ఇప్పుడు నిరాదరణ కేసు అని సుప్రీం కొర్టు తెల్పింది. ఇన్నేళ్ల హింసకు ఎవరు బాధ్యత వహిస్తరన్నారు.ఈ కార్యక్రమం లో ఉద్యమ కారులు అక్కారం సత్తయ్య, పంబాల ఎల్లయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పంగ స్వామి, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, మల్లన్నసాగర్ భూపోరాట సమితి నాయకులు అయెతొద్దిన్, బీఎస్‌పీ నాయకులు కనక ప్రసాద్, కళాకారులు ఎల్లం బృందం, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కోవర్టులకు ఇందిరమ్మ కమిటీలో అవకాశం ఇవ్వొద్దు

- మిట్టపల్లి కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మిట్టపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కోవర్టులకు ఇందిరమ్మ కమిటీలో అవకాశం ఇవ్వద్దని మిట్టపల్లి కాంగ్రెస్ నాయకులు రంజిత్, నవీన్‌లు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో కష్టపడుతూ వచ్చిన వారికి అవకాశం కల్పించకుండా బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన కోవర్టులకు అవకాశం ఇవ్వడం సరైనది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గురించి ఏనాడు పట్టించుకోని వ్యక్తులు పార్టీ అధికారంలోకి రాగానే వచ్చి ఇందిరమ్మ కమిటీలో పేర్లు రాయించుకోవడం ఏంటని ప్రశ్నించారు. నిజాయితీగా పార్టీ నిలబెట్టడానికి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి మొండి చేయి చూపిస్తూ ఇతరులకు అవకాశం ఇవ్వడం పార్టీని మోసం చేయడం అవుతుందని, పార్టీ కోసం మొదటి నుంచి కృషి చేసిన వారికి అవకాశం కల్పించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. గ్రామంలో కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేస్తూ వాళ్లకు నచ్చిన వ్యక్తుల పేర్లను ఇందిరమ్మ కమిటీలో రాయించుకుంటున్నారని ఇట్టి విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. మొదటి నుంచి గ్రామంలో ఉన్న తమకు ఎవరు ఏమిటి అన్న విషయం తెలిసి కూడా మండల పార్టీ నాయకులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా నిజాయితీపరులైన కాంగ్రెస్ కార్యకర్తలకు స్థానం కల్పించాలని లేకపోతే ఆందోళన చేపడుతామని అన్నారు. సమావేశంలో విష్ణు, శేఖర్, రాకేష్, నర్సింలు పాల్గొన్నారు.

మొదట్లోనే పత్తి రైతుకు దక్కని మద్దతు ధర

- రైతులను ఆశ్రయిస్తున్న దళారులు



నవతెలంగాణ-గజ్వేల్

ఇప్పుడిప్పుడే మార్కెట్ కి తీసుకు వస్తున్న పత్తికి మద్దతు ధర మొదట్లోనే దక్కకపోవడంతో రైతులు అసంతృప్తికి గురవుతున్నారు. మరికొందరు దీని ఆసరగా తీసుకొని దళారులు రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నారు. పత్తి సీజన్ మొదట్లోనే నిరాశ పరుస్తోంది. ఇప్పుడిప్పుడే ఉత్పత్తులు మార్కెట్ బాట పడుతుండగా.. క్వింటాలుకు రూ.6,500కు మించి ధర పలకడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ఇది రూ.1000 తక్కువే. దసరా తర్వాత విక్రయాలు ఊపందుకోనున్నాయి. త్వరగా సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలు తెరిస్తేనే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది.

-జిల్లా రైతులు భారీగా ఆశలు పెట్టుకున్న పత్తి

ధర పెద్దగా పలకకపోవడం ఆందోళనకు గురిచేస్తున్నది. గత ఏడాది పత్తికి మద్దతు ధర 6.620-7,020 ఉండగా.. ఈసారి రూ. 7,121- 7,521కు పత్తికి గరిష్టంగా, మధ్యస్తంగా పత్తికి కనిష్టంగా ధర చెల్లించనున్నారు. పండుగలు నేపథ్యంలో కొందరు తమ అవసరాల కోసం కొద్దిపాటి పత్తి ఉత్పత్తులను జిన్నింగ్ మిల్లుల్లో విక్రయించుకున్నారు. కానీ పత్తి క్వింటాలుకు రూ.6,500కు మించి ధర లేదు అని రైతుల అంటున్నారు. తేమ శాతం ఎక్కువగా ఉండటం, బహిరంగ మార్కెట్లో ధర తక్కువగా ఉండటం తదితర కారణాలతో ఇంతకుమించి ధర చెల్లించడం లేదు. కొన్ని చోట్ల మాత్రం రూ.6,800 చెల్లిస్తున్నారు. ఏ రకంగా చూసి ప్రభుత్వం ప్రకటిం చిన మద్దతు ధర కంటే రూ.800-1000 ధరను తగ్గించారు. దింతో రైతులు నష్టపోవాల్సి వస్తున్నది. జిల్లాలో గజ్వేల్ నియోజకవర్గంలోనే పత్తి ఎక్కువగా సాగు చేస్తున్నారు. అంతే కాకుండా కొనుగోలు సంబంధించి ఇక్కడే సగానికి ఇక్కడ జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. ఒక రకంగా పత్తి క్రయవిక్రయాలకు గజ్వేల్ ప్రాంతం పేరుగాంచింది. గజ్వేల్ తో పాటు చేర్యాల, జనగామ, మేడ్చల్, యాదాద్రి, పటాన్చెరువు, మెదక్, సంగారెడ్డి ప్రాంతాలకు చెందిన రైతులు పత్తిని గజ్వేల్‌కు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. వివిధ జిల్లాల చెందిన రైతులు ఇటీవల గజ్వేల్‌లో ఓ జిన్నింగ్ మిల్లుకు తీసుకొచ్చారు. క్వింటల్ కు రూ6.500 మాత్రమే చెల్లించారు. మరో మిల్లులో రూ 6.850 వరకు ఇచ్చినట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయిలో పత్తి పెరుగుదల ఉంటే తప్ప స్థానికంగా వచ్చే అవకాశం లేదని వ్యాపారం చెప్తున్నారు. మద్దతు ధర రూ7.500 ఉండగా దీనికిరూ రూ.1000లు తగ్గిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో ఒక లక్ష 4 ఎకరాలు పత్తి సాగు చేశారు. తొమ్మిది లక్షల క్వింటాళ్ల పైగా దిగుబడి రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో చెరగని ముద్ర

- మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

తొమ్మిదిన్నర ఏళ్లలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడంలో చెరగని ముద్ర వేసిన తొలి సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. శనివారం విజయ దశమిని పురస్కరించుకొని తెలంగాణ తల్లి, బీఆర్ఎస్ పార్టీ జెండా గద్దెలను రంగులతో అలంకరించారు. విజయాలకు నిలయమైన విజయ దశమి రోజున గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్యతో కలిసి బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిడికెడు మందితో తెలంగాణ కోసం పోరాటం మొదలు పెట్టి, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలను స్వరాష్ట్రం కోసం జాగృతం చేసి తెలంగాణ సాధించి, దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలిపిన తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చరిత్ర లో చెరగని ముద్ర వేసారని పేర్కొన్నారు. తెలంగాణ వొస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వొస్తాయని చెప్పిన కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యా క తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో నెంబర్ 1గా తీర్చిదిద్దారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, మిద్దె శ్రీనివాస్, భీమరి నర్సింలు, జీడిపల్లి గోవర్ధన్ రెడ్డి, కొమురయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

అమ్మవారి దయవల్ల దుబ్బాక నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం చెరుకు శ్రీనివాస్ రెడ్డి నివాసంలో దౌల్తాబాద్, రాయపోల్ మండలాల కాంగ్రెస్ నాయకులు కలిసి దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వ సంకల్పం విజయపథాన సాగి విశ్వ వేదిక పై తెలంగాణ సగర్వంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, రాయపోల్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి విగ్రహ శోభాయాత్ర



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఉషోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. గ్రామంలోని శంభు దేవాలయం వద్ద ఉషోదయ ఆధ్వర్యంలో శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారి విగ్రహ నిమర్జనం సందర్భంగా శోభాయాత్ర పండగ వాతావరణంలో సాగింది. మహిళల కోలాటలు, పిల్లల నృత్యాలు, ప్రత్యేక వేషధారణలతో కళాకారులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రధానంగా నవదుర్గల అలంకరణ విశేషంగా అలరించింది. అమ్మవారి ఆశీస్సులతో, దాతల సహకారంతో, గ్రామ ప్రజల అండదండలతో శరన్నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా నిర్వహించినట్టు ఉషోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలుముల రవి తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా మెరుగు శ్రీనివాస్ , ఉషోదయ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాడూరి చక్రవర్తి, కార్యదర్శి వడ్లకొండ సోమేష్, కోశాధికారి తాళ్ల నాగరాజు, వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీకాంత్, సభ్యులు కరుణాకర్, కనకయ్య,షాదుల్ హుస్సేన్, మహేందర్ రెడ్డి, నాగరాజు, సత్యం, షాదుల్, శ్రీనివాస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు



నవతెలంగాణ-రాయపోల్

శమీ శమీ యతే పాపం శమీ శత్రు వినాశనం అర్జునస్య ధనుర్ధారి రామస్య ప్రియదర్శనం. చెడుపై మంచి సాధించిన విజయానికి స్ఫూర్తిగా దుర్గామాత స్ఫూర్తితో ధైర్యంగా ముందుగా సాగాలని కోరుకుంటూ ప్రజలంతా సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆకాంక్షిస్తూ కుటుంబసభ్యులకు, బంధులకు దౌల్తాబాద్ మండల ప్రజలు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసకున్నారు. ఆయుధ పూజలు, ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సాయంత్రం గ్రామాలో పాలపిట్టని చూడడానికి డప్పు వాయిద్యాలతో తండోపతండాలుగా ప్రజలందరూ కొత్త బట్టలు తొడుక్కుని పంట పొలాల వైపు వెళ్లారు. అలాగే జమ్మి చెట్టు దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి గ్రామాల్లోని దేవాలయాలకు వెళ్లిన తర్వాత అందరూ జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుంటూ అలాయి బలాయి తీసుకుంటూ ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలియజేసకున్నారు. అందరు జీవితంలో సహనం, ఐక్యత, శాంతిభద్రతలు, సంతోషం వర్ధిల్లాలని కోరుకున్నారు.

